తస్తుంది. బాగా బలిష్టమైన ఆ స్తనాంతరం మీద సుకుమారంగా వంకీలుతిరిగిన మాంసపు ముద్దలు స్త్రీ సౌందర్యాన్ని ఆ స్తనాంతరాలా? మాంసపు ముద్దలుగా వూహించుకున్నపుడు అతని కిప్పుడు అసహ్యం వెయ్యలేదు.

మళ్ళా మరోసారి ముఖం చూసుకున్నాడు. ప్రతిబింబం నవ్వినట్టనిపించింది. ఇంగ్లీషు లిటరేచర్ మీద థీసిస్ రాసి ఈవేళో రేపో డాక్టరేట్ పొందబోతున్న నీ కెందుకయ్యా నీ ముఖంమీద ఇంత మోజు అన్నట్టు ఫీలయ్యాడు. ప్రతిబింబాన్ని కొట్టాడు 'యూ ఇడియట్" అంటూ వాడూ కొట్టాడు.

ఆరున్నరకల్లా పద్మజ యింటికి వెళ్ళాడు. పద్మజ తనకోసమే ఎదురుచూస్తున్నట్టు తప్పున ఎదురెళ్ళి లోపలికి తీసుకు వచ్చింది.

ఆమె కుడిపాపిడ తీసి వాలుజడ వేసుకుంది. తలనుంచి మత్తెక్కించే సువాసన. ముఖానికి స్నో పౌడర్ రెండూ రాసుకున్నట్టుంది. కంచి పట్టుచీర కట్టుకుంది. మెడలో సన్నటి గొలుసు. కుడిచేతికి స్క్వేర్ వాచీ. ఇప్పుడే లేచినపద్మ ముస్తాబెందుకు చేసుకుంది? బుద్ధిగా చదువుకోవాల్సిన అమ్మాయి అంత అందంగా తయారవాలా?

అయితే ఆమె మనస్సులోని భావమేమిటి తనని రప్పించడానికి? తను ఆమెకు చదువు చెప్పడానికి అంగీకరించి, సాయంకాలమంతా అద్దంముందు కూచుని ముస్తాబవడానికి కారణం ఏమైవుంటుందో సరిగ్గా పద్మజకూ అలాంటి భావమే అయివుండొచ్చు.

మూడోరోజున అడిగాడు; 'మీరు కుడిపాపిడ ఎందుకు తీస్తారు?"

పద్మజ విస్తుపోయింది. ఏమని చెప్పాలి?

"రెండు జడలు వేసుకో కూడదూ?"

"వేసుకోవచ్చుగాని - ఇప్పుడవి అవుటాఫ్ ఫ్యాషన్ అయిపోయాయి."

చిట్టిబాబుకి బాధకలిగింది. రెండు జడలు తన కెప్పుడూ ఔటాఫ్ ఫ్యాషన్ కాదు. ఆ రెండు జడలు పద్మజకు ఆనందాన్నిస్తాయని కాదు. ఆ చిలు బుగ్గలకుతోడు రెండు జడలు వుంటే ఏదో ఎదో తనకి ఆనందం.

"రెండు జడలు మీకు యిష్టమా?" అంది పద్మజ.

తల వూపాడు, తర్వాత "ఊహూ" అన్నాడు. తర్వాత "ఊ" అన్నాడు.

పద్మజ నవ్వుకుంది. లోపలికెళ్ళి రెండు నిమిషాల్లో రెండు జడలతో ప్రత్యక్షమయింది.

చిట్టిబాబుకి వళ్ళు జలదరించింది. ఆమె మొఖంలోకి చూస్తూవుండిపోయాడు.

ఇరవైయేళ్ల క్రితం నాటి పద్మ బహుశః ఇలాగే వుండి వుండొచ్చు? ఆనాడు పద్మను చూసినప్పుడు తనకి కలిగిన భావాలు ఎలా వుండేవో తెలియటంలేదు? ఈనాడు రెండు జడల పిల్ల బుగ్గల పద్మజను చూసినప్పుడు అతనికి వళ్ళు పులకరించి రక్తం పాదాల్లోకి పరుగులు తీస్తోంది.

అమాంతంగా లేచి కావలించుకోవాలన్నంత ఉద్రేకం వచ్చింది.

ఆనాడు పద్మను చూసినప్పుడు అలాగే అనుకునేవాడు. ఆమె మెడను కావలించుకుని మీదన కాళ్ళు వేసేవాడు.

ఈనాడు పద్మజను అదేమోస్తరుగా కావలించుకుని, మీదను కాళ్ళువేస్తే దానిభావం ఏమిటో ఇరవై ఎనిమిదేళ్ల చిట్టిబాబుకి తెలుసు. ముచ్చెమటలు పట్టేశాయి. ముఖం పాలిపోయింది తల దించుకున్నాడు.

పద్మజ పెదవుల మీద చిరునవ్వు మాయమయింది. అతని దగ్గరకొచ్చి "ఏమయ్యింది మాష్టారూ? అంది.

"ఏంలేదు" అని వెళ్ళిపోయాడు.

మర్నాడు పద్మజ యింటికి వెళ్ళడానికి ఎందుకో మనస్కరించలేదు. తన గదిలో కాలు కాలిన పిల్లిలా పచార్లు చేశాడు. పద్మజ తన కోసం ఎదురు చూస్తూవుంటుంది. రాలేదని ఎంత బాధపడుతుందో? అలా ఒకనాడు ఆమె బాధపడితే ఆమర్నాడు హీరోలా వెడితే తన హోదా మరికాస్త పెరుగుతుందని పించింది. ఆమె తను రాలేదని ఎంత ఎదురు చూస్తే అంతా ఆ తర్వాత అది తనమీద ఆసక్తిగా మారుతుంది.

ఈ విచిత్ర మనస్తత్వం ఎలాంటిదో తనకి తెలుసు. ఇతరుల బాధనుంచి ఆనందాన్ని పొందే "శాడిస్ట్ లాంటివాడు తను. ఈ శాడిజమ్ వికృతరూపాన్ని ధరిస్తే ఖూనీలూ, హత్యలు మానభంగాలు చేస్తాడు మనిషి.


అతనికి భయం వేసింది. ఈ శాడిజాన్ని తనలోనుంచి తీసిపారెయ్యాలి. తీసెయ్యాలంటే పద్మజ దగ్గర మనస్సు విప్పుకోవాలి. గబగబ పద్మజ యింటికి బయలుదేరాడు.

హాల్లో దీపాలులేవు. తలుపులు తెరిచే వున్నాయి. నౌకరు నమస్కారం చేశాడు. గడియారం పదిన్నర కొట్టి, ఆహ్వానించింది. చిట్టిబాబు మెట్లెక్కి పద్మజ గదిలోకి వెళ్ళాడు.

పద్మజ బెడ్‌మీద పడుకుని వుంది. అలంకరణ లేవి విప్పనేలేదు. తన కోసం చూసి చూసి నిద్రపోయిందన్నమాట. గుండెలమీద 'షా


ఎక్లె స్నో

పాటిలేని నూతన సౌందర్యమును చేకూర్చుటకు ఎన్నికైన ఎక్లె స్నో మీ మృదువైన చర్మాన్ని సౌందర్యవరచుటకును, మృదుత్వాన్ని కాపాడుటకును శాస్త్రోక్తంగా తయారుచేయబడినది. దీనిని ఎల్లప్పుడు వాడితే ఇది మీ శరీరాన్ని అతి సౌందర్యంగా తయారుచేస్తుంది. దీనిని ఈ రోజునుండేవాడి నవలావణ్యాన్ని పొందండి.




ఉత్పత్తిదారులు: ది నోవా కంపెనీ,
ఆగ్రా రోడ్, బందప్, బొంబాయి-78

## చిట్టిబాబు-చిల్లిబుగ్గలు

వాటకం నిద్రపోతోంది. పక్క టేబుల్ మీద రెండు గ్లాసులు పాలు.

మెల్లగా 'షా'ని కిందకి దింపాడు. పద్మజ కదల్లేదు. ఆమె ముఖంలోకి చూస్తూ వుండి పోయాడు. శ్వాసకు లయకలుపుతూ వక్షోజాలు ఎగిరిపడుతున్నాయి. అనిల కుమారుల స్పర్శకు మృదువుగా ముంగురులు ఫాలంమీద నృత్యం చేస్తున్నాయి.

పద్మను యిలా ఎన్నిసార్లు చూశాడో! ఇలా కనిపించినపుడల్లా ఆమె పక్కలో పిల్లిలా ముడుచుపెట్టుకుని నిద్ర పోయేవాడు. ఆమె మృదువుగా తనని కావలించుకుంటే ఏదోఏదోలా వుండేది.

పద్మజని పద్మలా వూహించుకున్నాడు. కాని ఆ చిల్లిబుగ్గలమీద పుట్టుమచ్చఏది? పెన్ తీసి కుడి చెక్కిలిమీద చిన్నగా మచ్చపెట్టాడు.

పద్మజ ఇప్పుడు అచ్చు పద్మలా వుంది. (ఈ పుట్టుమచ్చతో పద్మయిలానే వుండ వుండాలి) ఒకనాడు ఆ పుట్టుమచ్చను వేలితో నొక్కి "అక్కా" అంటే పద్మ తనని కావలించుకుంది. ఇప్పుడి పద్మజను ఏమని సంబోధిస్తే చిరునవ్వు నవ్వి కావలించుకుంటుంది?

అతని వేసే చిట్టూర్పులకు పద్మజకు మెలకువ వచ్చింది. కళ్ళు విప్పిచూస్తే తనమీద వంగివున్న చిట్టిబాబు! ఛప్పున పద్మజలేచిపోయి తొలగిన పైటను సర్దుకుంది.

తప్పుచేసినవాడిలా చిట్టిబాబు దూరంగా వెళ్ళిపోయాడు. అతని ప్రవర్తన అర్థంగాక పద్మజ విలువుచూపుచూస్తూ వుండిపోయింది.

చిట్టిబాబు యిక అక్కడ నిలబడ లేకపోయాడు. గబగబ వెళ్ళిపోయాడు.

వెళ్ళిపోతున్న "మాష్టార్ని" పద్మజ పిలవలేకపోయింది!

చిటిబాబు పద్మజ యింటికి ఆ మర్నాడు మర్నాడు. మర్నాడూ కూడా వెళ్ళలేదు. నాలుగోనాడు. పద్మజే కాలేజీకి వచ్చేసింది.

పద్మజను చూసి గతుక్కుమన్నాడు చిట్టిబాబు. ఆమెవేపు చూడకుండానే క్లాసులో లెసన్ చెప్పేసి బయటకు వెళ్ళిపోయాడు.

పద్మజ అతని వెనకాలే వెళ్ళింది. అతన్ని గబగబనడచి కలుసుకుని "ఈవేళ వస్తారుకదూ?" అనేసి అతని సమాధానమన్నా వినకుండా ముందుకు వెళ్ళిపోయింది.

ఎవరన్నావింటే బాగుండదనే భయంవల్ల ఆ ఒక్కమాట అనేసి వెళ్ళిపోయిందనుకున్నాడు.

పద్మజ ఎందుకు భయపడాలి? ఎవరికి భయపడిపోవాలి? తనమీద ఆమెకు ఏదో అభిప్రాయంలేకపోతే ఎందుకంత భయపడిపోతుంది.

సాయంకాలం రూమ్‌కి వెళ్ళాడు కాని పద్మజ దగ్గరకు వెళ్ళడానికి భయం వేసింది. తను తప్పుచేశాడనే భయం పీకుతుంది. ఆవాళ పద్మక్కను కావలించుకుని పడుకున్న దేహమే యిది అ దేహంలో అప్పుడున్న మనస్సే ఇప్పుడూవుంది. కాని ఈదేహాన్ని పద్మజ పక్కన ఎందుకు వేయలేక పోయాడు? ఆనాడు కలగని భయం ఈనాడు ఎందుకు కలిగింది.

కాదు ఆనాటి దేహంవేరు ఈనాటి దేహంవేరు ఆనాటి మనసులోని భావాలకు ఆకృతి లేదు. ఈనాటి మనస్సుకి స్వాతంత్ర్యం. పరిహద్దులూ ఏర్పడ్డాయి. ఆనాడు పెళ్ళంటే వెధవ మాటని పద్మ అంటే నమ్మాడు. ఈనాడు అదంటే ఏమిటో తెలుసు. తెలుసుగానిబట్టే పద్మజ మీదికి వంగి మచ్చపెట్టినపుడు. అది వెధవ పని అని తర్వాత భయపడిపోయాడు

ఇంత వెధవపని చేసి పద్మజకు ఎలా ముఖం చూపించగలడు? తిన్నగా సినిమాకి వెళ్ళిపోయాడు.

మర్నాడు ఆదివారం. పగలంతా బాధపడ్డాడు మధ్యాహ్నం యిక ఆగలేకపోయాడు. పద్మజ యింటికి బయలుదేరాడు.

పద్మజ గదిలో లేదు. బాత్ రూమ్‌నించి కూనిరాగం. నీళ్ళ చప్పుడూ వినిపిస్తోంది.

అతని రక్తం వేగంగా, వెచ్చగా ప్రవహించ నారంభించింది. పద్మజ నగ్నంగానే ఈ గదిలోకి వచ్చేస్తే? చూసీ చూడనట్లు చూడాలి.

రెండు నిమిషాలయాక పద్మజ బాత్ రూం నించి వచ్చింది. శరీరం చుట్టూ చీర తిప్పుకుని రెండు అంచులూ రెండు భుజాలమీదా వేసుకుంది. శరీరంమీద వున్న తడికి చీర అక్కడక్కడ అంటుకుని శరీరచ్ఛాయ కనిపిస్తోంది. కూనిరాగం తీస్తూనే భుజం మీది చీర అంచుని పళ్ళ మధ్య బిగించి బాడీ వేసుకోబోయింది. చిటిబాబు ఆమెవేపు చూడాలనుకుంటూనే చూడలేక సన్నగా దగ్గాడు.

పద్మజ తలెత్తి చిట్టిబిచూసి ఒకే గెంతుగెంతి బాత్‌రూమ్‌లోకి పోయింది. ఆ గెంతడంలో బాడీ కిందపడిపోయింది. నోట్లో చీర అంచు జారిపోయి పాలమీగడలాంటి గుండ్రని భుజాలు లిప్తపాటు కనిపించి మాయమయ్యాయి.

చిటిబాబు బయటకు వెళ్ళిపోవాలనుకున్నాడు. బాత్‌రూమ్ తలుపు సన్నగా తెరుచుకుంది. తెరచుకున్న సందునుంచి ఒక చెయ్యి బయటకు వచ్చింది. పద్మజ బాడీ అందుకోబోతుందిలా వుంది. చిట్టిబాబుకి చిలిపి వూహ వచ్చింది. మెల్లగా వెళ్ళి కింద పడువున్న బాడీ తీసి ఆమె కందించాడు. అటు చూడకుండా మొహం రెండో వేపుకి తిప్పుకుని. పద్మజ బాడీ అందుకునేందుకు చెయ్యిచాచింది. చిటిబాబు బాడీ అందించి బయటకు వెళ్ళిపోయాడు.

పద్మజ గబగబ చీరకట్టుకుని. బాడీ బ్లౌజు వేసుకొని బయటకు వచ్చింది. చిట్టిబాబు మెట్లు దిగుతున్నాడు.

"మాష్టారూ!" అంది.

చిట్టిబాబు వెనక్కి చూశాడు.

"రండి"

షుళ్ళీ పైకి వచ్చాడు.

పద్మజ ద్వారానికి చేతులు అడ్డంగాచాచి నిలబడిపోయింది. ఆమె ముఖంలోకి చూశాడు. దృష్టిని అలా ఫాలం. భృకుటి. నాసిక. వాతెరలమీరుగా కిందికి దించాడు. పద్మజ చేతులు దించేసి పైట సర్దుకొని లోపలి కెళ్ళింది.

ఇద్దరూ సోఫాలో కూర్చున్నారు. కాసేపు నిశ్శబ్దం. ఒకరిముఖాలొకరు సిగ్గుపడుతూ చూసుకున్నారు.

ఈవాళ సాయంకాలం మా అమ్మ నాన్నారు మెయిల్లో వస్తున్నారు అంది

ఉలిక్కిపడి "అలాగా?" అన్నాడు.

"వాళ్ళకి మిమ్మల్ని పరిచయం చేస్తాను."

"ఎందుకు?"

ఎందుకేమిటి పరిచయం చేస్తానంటే అనుకుంది పద్మజ! "ఈసారి క్లాసువస్తుంది. అదంతా మీ దయవల్లే" అంది.

"ఊఁ"

"ఈవాళ లెసన్స్ వద్దండి"

ఇప్పుడే వెలువడింది!!!
నందూరి విఠల్ రచించిన నవల
కాలకన్య
వెలువడిన వెంటనే పాఠకుల్ని అనన్యంగా ఆకర్షించిన అత్యాద్భుతమైన నవల
అసలు ధర ఏడున్నర—
కాని పాఠకులకు నరాసరి రిజిష్టర్ పోస్టులో (పోస్టు ఖర్చులు మేమే భరించి) ఏడు రూపాయలకే పంపగలం.
మీ కాలకన్యకై నేడే త్వరపడండి
మా అడ్రస్ :-
చారీ అండ్ కో
103 సర్దార్ పటేల్‌రోడ్. సికింద్రాబాద్
(KU CHI)

"అయితే వెళ్ళిపోనా?"

"నానానా! లెసన్స్ వద్దంటే వెళ్ళిపోమనా! మా మీ అమ్మని నాన్నారినీ చూసి ఏడాదిఅయింది. వాళ్ళను తలుచుకుంటే చాలా ఏదో అనుభూతి కలుగుతోంది. నాన్నారిది టూరింగ్ సర్కస్ లాంటి ఉద్యోగం. ఈవాళ ఇక్కడుంటే రేపు మరో అడవిలో. నాలుగు దినాలు సరదాగా ఎప్పుడూ అంతా కలిసి వుండలేదు. ఈసారి కోసమని రెండు నెలలు శలవు పెట్టుకుని వస్తున్నారు."

చిటిబాబు ధ్యాస ఎక్కడో వుంది.

"మాష్టారూ!"

"చెప్పండి వింటున్నా"

"మాష్టారూ! ఇప్పుడు మీ వయస్సెంత?"

ఉలిక్కిపడ్డాడు "ఏం?"

"చెప్పండి"

"ఇరవై ఎనిమిది"

"నా కంటె తొమ్మిదేళ్ళు పెద్దన్నమాట"

"ఆఁ"

"అయినపుడు నన్ను మీరు 'ఏమండీ' అంటారేం?"

"ఏమన మంటారు?"

"నువ్వు అంటే చాలదా'

అతనికి నవ్వొచ్చింది. "బాగుంది! ఇంకా ఏదన్నా వరస పెట్టి పిలవమంటారేమో అనుకున్నాను"

"వరస పెట్టి పిలిస్తే ఎలా పిలుస్తారు? చెల్లాయ్ అనాలి. అంతేగా. ఆ వరస తప్పితే మరోటి లేదు"

గతుక్కుమన్నాడు. అనాడు పద్మ కూడా వరస పెట్టి - అక్కాయ్ - అని పిలవమంది. సిగ్గు వేసి తను అనకపోతే బయటకు గెంటేసింది. కొంపదీసి చెల్లాయ్ అనకపోతే పద్మజ కూడా గెంటేస్తుందేమో!

అయినా అంతటి లావణ్యవతిని తను చెల్లాయ్‌గా ఎలా పిలవడం! ఆమెను మరోలా వూహించుకుంటున్నాడే!

"వరస ఎందుకు లేదు! వుంది."

"ఏమిటి?"

"పద్మజ" అని నవ్వాడు. చాలా విందుగా నవ్వాడు. అంతనవ్వు మాష్టారి ముఖంలో ఎప్పుడూ చూడని పద్మజకు వింతనిపించింది.

"అది నా పేరు! వరసకాదు."

"అవును. మనకి బంధుత్వాలు లేనపుడు పేర్లు పెట్టి పిలుచుకుంటాం."

"స్త్రీ పురుషులు పేర్లుపెట్టి పిలుచుకునేది జీవితంలో ఒకేసారి."

"ఎప్పుడు?"

"పెళ్ళిలో" చిలిపిగా నవ్వింది.

అతను ఏదో అనాలనుకుని అనలేక గుటక వేసి వూరుకున్నాడు. ఆ అనేదేమిటో ఆయన అనేస్తే తనూ తను అనుకున్న అనెయ్యాలనుకున్నది పద్మజ. ఇద్దరూ ఏమీ అనుకోకుండా లేచి స్టేషన్‌కి వెళ్ళారు.

మెయిల్ అనవాయితీ ప్రకారం గంట ఆలస్యంగా వచ్చింది. మెయిల్ రాగానే. ఆ ఉత్సాహంలో పద్మజ చిటిబాబుని మరచిపోయి ప్లాట్‌ఫారమ్ మీదికి వెళ్ళిపోయింది.

ఫస్ట్ క్లాస్ కంపార్ట్‌మెంట్ నుంచి పద్మజ నాన్నగారూ. తల్లీ. చెల్లాయి, తమ్ముడూ దిగారు. పద్మజ తల్లిని దాదాపు కావలించేసుకుంది. తర్వాత తమ్ముణ్ణి ఎత్తుకుంది.

అంతా బయటకు వచ్చారు. వెయిటింగ్ రూమ్ దగ్గర చిటిబాబు నిలబడి వున్నాడు. "ఎంత పొరపాటయిపోయింది" అనుకుంటూ చిట్టిబాబు దగ్గరకు వెళ్ళి అతన్ని చెయ్యపట్టుకుని తల్లి దగ్గరకు తీసుకువచ్చింది.

"వీరు మా కాలేజీ లెక్చరర్" అంది.

నమస్కారాలు చేసుకున్నారు.

కాలేజీ లెక్చరరే అయితే అతని చెయ్యపట్టుకుందేం పద్మజ? అనుకుంది తల్లి.

చిట్టిబాబు పద్మజ తల్లివేపు చూశాడు. ఆమె అతనివేపు చూసింది. ఇద్దరూ ఒకళ్ళనొకళ్ళు చూస్తూ ఉండిపోయారు.

ఆమెను ఎప్పుడో ఎక్కడో చూసినట్టు చిటిబాబుకి అనిపించింది.

అతను బాగా తెలిసినవాడులా అనిపించింది పద్మజ తల్లికి.

అప్రయత్నంగా ఆమె కుడిచెయ్యి కంఠం మీదవేసుకుంది.

సరిగ్గా అదే సమయంలో చిట్టిబాబు చెయ్యి సగం పైకిలేచి ఆగిపోయింది.

పోర్టర్ సామాన్లు బయట కార్లో పెట్టి వచ్చాడు. అంతా బయటకు వెళ్ళిపోయారు.

పద్మజే కారు డ్రైవ్ చేసింది. ఆమె పక్కన తండ్రి కూచున్నాడు. మధ్యలో చిన్న తమ్ముడూ కూచున్నాడు. వెనక సీట్లో పద్మజ తల్లి, చెల్లాయి కూచున్నారు తండ్రి పద్మజ చదువుగురించి అడుగుతున్నాడు ఆమె నవ్వుతూ అంతా మాష్టారి దయ అని చెబుతోంది. తండ్రి చిట్టిబాబుని థేంక్ చేస్తున్నాడు. తల్లి, చిట్టిబాబు మౌనప్రతిమల్లా కూచున్నారు.

"మిమ్మల్ని ఎక్కడో చూసినట్టు జ్ఞాపకం" అంది పద్మజ తల్లి ఇంటికొచ్చాక కాఫీలు అయి అంతా తీరిగ్గా కూచున్నపుడు


# గాథావళి - 91

## దారితప్పిన రచయిత

బ్రిటిష్ ప్రధాని విన్‌స్టన్ చర్చిల్ గొప్ప రాజకీయవేత్త మాత్రమేకాక, బాగా అమ్ముడుపోయే పుస్తకాల రచయితగా పేరు పొందాడు. రాజకీయాలు అతన్ని పరాభవించినప్పుడల్లా "హాయిగా రచనలు చేసుకుంటూ వుండేవాడు." ప్రధానమంత్రి కాగల అవకాశం వుందని ఆశ వుండబట్టి గాని; లేకపోతే రాజకీయాలు వదిలిపెట్టి వ్రాసుకుంటూ కూర్చునేవాణ్ణి" అన్నాడు. చర్చిల్ తనగురించి చెప్పుకుంటూ. రచనలు చేసి బాగా డబ్బు చేసుకున్న వాళ్ళలో చర్చిల్‌ని తప్పక ఉదహరించాలి.

1931లో ఒకసారి చర్చిల్ న్యూయార్క్‌లో ఉపన్యాసాలివ్వడానికి సంచారం చేస్తూ వుండగా, దురదృష్టవశాత్తు అతన్ని ఒక టాక్సీ ఢీ కొట్టింది. చర్చిల్ ఆ టాక్సీ డ్రైవర్ను క్షమించి వదిలేశాడు; అతనిపైన రిపోర్టులూ అవీ ఇవ్వకుండా. దాంతో పత్రికలన్నీ మొదటి పేజీలో ఆ వార్తను, చర్చిల్ ఘనతను ప్రకటించాయి.

హాస్పిటల్లో బాధతో మూల్గుతూ పడుకొని ఆ వృత్తాంతం వివరాలు, సాకల్యంగా చెప్పినందుకుగాను, వార్తాపత్రికలనుంచి 800 పౌనులు వసూలుచేశాడు.



## చిట్టిబాబు-చిల్లిబుగ్గలు

"ఎక్కడ కూడా మద్రాసులోనా" అంది పద్మజ.

"కాదు" అని చిట్టిబాబు వేపు తిరిగి "మీది గుంటూరా?" అంది.

"అం...చిన్నతనంలో"

"మీ నాన్నగారి పేరు?"

"పార్వతీశంగారు"

"అమ్మగారి పేరు?"

"వెంకమ్మగారు"

"మీపేరు చిట్టిబాబా?" అంది పద్మజ తలి వెంటనే.

తల వూపాడు.

ఆమె ముఖం యింతయింది. ధన్నున ఆమె అతని ఎదుటి సోఫాలో కూచుంది. "చిట్టీ మరిచావా? నన్ను గుర్తుపట్టలేదూ?" అని వెనక్కి తిరిగి భర్తను కేకేసింది. ఏమండోయ్ రండి రండి త్వరగా రండి"

ఏం కొంప మునిగిందో అని ఆయన వచ్చారు.

"ఇతన్నిమీరు గుర్తుపట్టారా ...చిట్టిబాబండి మన చిట్టి బాబు."

"మన చిట్టిబాబా?"

"అవును; అప్పుడోసారి మనం బెజవాడ్లో వున్నప్పుడు గుంటూరునుంచి వంటరిగా వచ్చే వాడు..."

"అఁఅఁ"

పద్మజ చిట్టిబాబునీ తల్లినీ చూస్తూ వుండి పోయింది.

"అక్కా! ఎంత పెద్దదానవైపోయావ్! గుర్తే పట్టలేకపోయాను."

"అయితే మాష్టారు మన పాతచుట్టమే నన్న మాట!"

"చుట్టమేమిటమ్మా అంతకంటే ఎక్కువే! చిన్నతనంలో ఎప్పుడూ నాకొంగు పట్టుకుని తిరిగేవాడు కాలేజీకి వచ్చే వాడు. నాకు పెళ్ళయి వెళ్ళిపోతున్నపుడు..."

పద్మ ఏమేమిటో చెప్పుకుపోతుంది. ఒకటి చిట్టిబాబు చెవిన పడటంలేదు. పద్మను చూస్తూ వుండిపోయాడు. చిరునవ్వులు పెదవులమీద లాస్యం చేస్తున్నాయి. ఏదో చెప్పుకోలేని నిర్వచించలేని ఆనందం. ఈ పద్మక్క తనకి జన్మలో తారసపడుతుందని అనుకోలేదు తారసపడింది ఒక్క రైకాదు కూతురితో బాటు.

ఇప్పుడామె ముఖంలో వార్ధక్య చిహ్నాలు గొట్టొచ్చినట్లు కనిపించాయి తల కొంతవరకు నెరసిపోయింది. పుట్టుమచ్చా చిల్లిబుగ్గలు వున్నాయి. కాని అది అనాటి పద్మక్కని కావు రెండు జడలూ లేవు. జర్కొముడివుంది. పక్కకి చూశాడు. పద్మజ కనిపించింది. పద్మజలో అనాటి పద్మక్క కనిపించింది.

"చిట్టి నీకు జ్ఞాపకముందయ్యా?" అని పద్మ చిట్టిబాబు పక్కన కూచుంది.

"ఏమిటి" అన్నాడు పరధ్యానంగా ఆ అనట మతో అ పయత్నంగానే కొత్త ఎకంగా జరి గాడు

"నన్నీయన చూడటానికి వచ్చినప్పుడు నువ్వన్నమాటలు?"

"ఏమిటన్నాను?"

"మన్నూ నన్ను విడిచిపెట్టక్కా. కావాలంటే నేను పెళ్ళిచేసుకుంటాను నిన్ను అని" అని నవ్వింది.

అతనూ శృతి కలిపాడు.

పద్మజకూడా నవ్వింది మాష్టారికి చిన్నప్పట్నుంచి పెళ్ళి వుందన్నమాట!"

"ఛ: వూరుకోవే. అప్పుడు చిట్టి వయస్సెంతని. ఎనిమిదేళ్ళు.

"పాపం! చిన్నతనం. ప్ప అంది పద్మజ దీపించేలు.

"ఎవరిటయ్యా!" అన్నాడు చౌదరి.

"పద్మజని"

పద్మజ, చిట్టి ముఖాలు చూసుకున్నారు. చిట్టి తలొంచు కున్నాడు.

"మాష్టారుకి పెళ్ళంటే భయమమ్మా

"నువ్వెప్పుడు కనిపెట్టావేవ్!"

"ఎప్పుడా? ... ఎప్పుడంటే అని చిట్టిబాబు ముఖంచూసి, తండ్రివేపు చూసింది. ఆయన పత్రికలో ముఖం ము చేసుకుని ముసి ముసి నవ్వులు నవ్వుతున్నారు.

"వాళ్ళ ముఖాలు చూస్తావేం!"

"మరెవర్ని చూడాలి!"

"నీ హృదయాన్ని"

పద్మజ లేచి నిలబడింది. "ఓ హృదయమా!" అని మొదలెట్టింది.

తెలుగు సినిమాలు బాగా చూస్తున్నావేమిటే"

తెలుగు సినిమా అంటే జ్ఞాపకానికి వచ్చింది మాష్టారు నాకో సినిమాథాన్సు తీసుకొచ్చారమ్మ

"సినిమా ఛాన్సా!" అన్నాడు చౌదరి ఉలిక్కిపడి.

"అఫ్‌కోర్స్ నేను ఒప్పుకోలేదనుకోండి. మనకి జీవితమంటేనే యిష్టంగాని వెండితెర జీవితంఅంటే యిష్టంలేదని చెప్పేశాను."

"అప్పుడేనా చిట్టికి పెళ్ళంటే భయమని కని పెట్టావు" అంది పద్మ.

అంతలో పద్మజ తమ్ముడు కుసుమాకర్ వచ్చాడు. అకలనుకుంటూ పద్మజ వాణ్ణి దగ్గరకు తీసుకుని ఒళ్ళో కూర్చోబెట్టుకుని ముద్దు పెట్టుకుంది.

చిట్టి పద్మ వేపు చూశాడు ఉద్రేకంలో.

అందరూ భోజనాలకు లేచారు. చిట్టి హోటల్లోకి వెళ్ళిపోతానంటే పద్మ నాలుగు తిట్టి వుంచేసింది. ఈ రెండు నెలలూ, తనున్నంత కాలం యిక్కడే భోజనం. పడక అంది.

"అలవాటైపోతే మళ్ళా హోటల్ భోజనం సయించదు. అన్నాడు చిట్టి.

"మళ్ళీ హోటల్ భోజనం ఏమిటి! వైశాఖంలో మీ యిద్దరికీ ముడిపెట్టేస్తాంగా!"

"అయితే నన్నాలోచించుకోనివ్వరా!"

పద్మజ మనస్సు చివుక్కుమంది.

"అదికాదు. నీ కిష్టముంటేనే. లేదూ నీ మనస్సులో మరొక రెవరన్నావుంటే బలవంతం లేదు. చెప్పు"

"అహఁ! అదేం కాదక్కా అనేశాడు అప్రయత్నంగా "అక్కా" అని.

పద్మ హృదయంలో ఆ అక్క పిలుపు వీణా నాదంలా మ్రోగింది. ఈ "అక్క" అన్న పిలుపుకోసం తపించిపోయేది. అప్పుడు వాడిని ఎంత కొట్టినా తిట్టినా ఆ మాట మాత్రం అనే వాడు కాదు— ఒక్క నిద్రలోనూ, మౌన ముద్రలోనూ తప్ప. ఆ అక్క అన్న పిలుపుతో ఆమె ఒక్కసారిగా యిరవైయేళ్ళ వెనక్కి పోయింది. చిట్టి ఎనిమిదేళ్ళ పసివాడులా కనిపించాడు. ధన్నున హృదయానికి హత్తుకొని ముద్దులాడాలనుకొంది, అనుకుని తన భావానికి సిగ్గు పడింది.

"అది కాదురా చిట్టి ఉలిక్కిపడి తలెత్తి చూశాడు.

ఆమె తొట్రుపడింది. పెదవులు వణికాయి. వెనక్కి తిరిగిపోయి "భోజనానికి లే అని వెళ్ళిపోయింది.

భోజనాలయాకపద్మ, చిట్టిబాబు, పద్మజ డాబా మీద కూచున్నారు.

ఫోల్డింగ్ 50 షాట్ పిస్టల్

లైసెన్స్ అక్కర లేదు. అమెరికన్ మోడల్. దొంగలు, క్రూరమృగముల నుండి రక్షించుకోండి. ఉల్లాస ప్రయాణాలు, యాత్రలు, నాటకాలకు ప్రశస్తమైనది.




ఆటోమెటిక్ 50 షాట్లు పేల్చగలదు. తేలికైనది. ఇందునుండి వెలువడు నిప్పురవ్వలు మిమ్ములను కాపాడును. ధర: 50 షాట్లు: ఆర్మీ మోడల్ నెం. 99 రు. 15/50. వి.పి.పి.ఛార్జీలు రు. 2/50 లెదర్ కేస్ రు. 7/. అదనపు షాట్లు 100 కి రు. 5/-.

M/s. GEMS ARTS AJV. IS.
P. BOX 1325, Delhi

"రేపు వుదయమే హోటల్‌నించి సామాను తెచ్చేసేయ్. డాబామీద గది ఏర్పాటు చేస్తాను" అంది పద్మ.

"అలాగే" అన్నాడు

అతను ఒప్పుకోవడం తరవాయి పద్మజ ఆ గది సర్దడానికి వెళ్ళిపోయింది.

"చూశావా? పద్మజ ఎంత సరదాపడుతోందో?"

"ఊఁ"

"మీకు మాత్రం ఎవరున్నారు చిట్టీ. అమ్మా నాన్నా ఎలానూ లేరు. నాకూ పుట్టిల్లనేది లేదు. పద్మజవల్ల మనం మనం అందరం కలుసుకొని ఒకటి కాబోతున్నాం. నా మాట కాదనకు చిట్టీ"

"బాధపడుతున్నావా?"

"బాధ కాదూ? నేనూ నువ్వూ ఒకతల్లి కడుపున పుట్టకపోయినా అక్కా తమ్ముళ్ళలా తిరిగాం. నేను లేనిది అక్కడ ఒక నిమిషం వుండలేకపోయేవాడివి. ఆ అనుబంధాలు మమతలూ, ప్రేమలూ... నిజమే, నువ్విప్పుడు పెద్దవాడవయ్యావు. ఇప్పుడు నీకు వుండకపోవచ్చు...సహజమే..."

"అంతమాటనకక్కా! పద్మజను పెళ్లి చేసుకోవడానికి నా అభ్యంతరం ఏంలేదు. కాని—

'ఊఁ, కాని..?"

అతను చెప్పలేకపోయాడు. పద్మజ ఎవరో తెలీనప్పుడు ప్రేమించాడు. మద్రాసు కాలేజీలో చదువుకునే దినాల్లో దుర్గాంబనుకూడా ప్రేమించాడు. గ్రంథం కొంతవరకూ నడిచాక పెళ్ళి చేసుకుంటే బాగుంటుందనుకున్నాడు. ఆమెతో చెప్తే ఏమనుకుంటుందో అని భయపడ్డాడు. ఆమె బాగ గొప్పింటి బిడ్డ. హైబ్రో భావాలువుండేది. సినిమానటి కావాలనుకునేది. అది తనకునచ్చదు. చివరి కామెతో పెళ్లిమాట కాని, తను ప్రేమిస్తున్నట్టుగాని చెప్పకుండానే తెగతెంపు అయిపోయింది ఇంటర్‌లో. ఆమె ఏదో పిక్చర్లో ఎక్స్‌ట్రా వేషాలు వేస్తోందని విన్నాడు అంతే!



"మీ ఆఫీసులో ఏవన్నా ఖాళీ లున్నాయా సార్!"

"వరండా ఖాళీగా వుంది..."

ఆ ఒక్క స్త్రీనే ప్రేమించా ననుకున్నాడు. తర్వాత రాజమండ్రి వచ్చాక పద్మజను చూడటం తటస్థించింది.

ఆమెనూ ప్రేమించాడు అది ప్రేమే అనుకున్నాడు ఆ చిల్లిజగ్గలవల్ల ఆ ప్రేమ మరింత హెచ్చయింది పెళ్లి చేసుకోవా లనుకున్నాడు పరిచయం హెచ్చయి ఆమె భావాలను గ్రహించాక, ఆమె ఒక నిండుదనం. వ్యక్తిత్వం అతన్ని మరింత ప్రేరేపించాయి.

కాని ఆమె తను ప్రాణాధికంగా ప్రేమించిన, పద్మక్క కూతురని తెలిశాక అతనిభావాల్లో కల్లోలం వచ్చింది. పద్మజ కూడా తనకు పద్మలాంటిదే. పద్మ అక్క అయినపుడు ఆ రక్తంలోనుంచి వచ్చిన పద్మజ కూడా తనకి సోదరి లాంటిదే అన్న భావం కలిగింది. ఈ బాంధవ్యాన్ని భార్యాభర్తల సంబంధంగా ఎలా మార్చుకోవాలి? మార్చుకునేందుకు అతనిమనస్సు తిరస్కరిస్తోంది. కాని దేహం ఆహ్వానిస్తోంది. అదే విచిత్రం! పద్మను కావలించుకుని పడుకున్న దినాల్లో పద్మను అక్కలానే చూశాడు. అలాంటి అక్కకూతుర్ని కావలించుకుంటే తన మనస్సూ, శరీరం రెండూ యుద్ధానికి తలపడతాయి ఈ నిర్విరామమైన అంతర్గత సంఘర్షణని తను అదుపులో పెట్టుకోగలడా?

చిత్రమైన మన స్తత్వం యిది. ఈ భావాన్ని చెప్తే పద్మ ఏమంటుంది నవ్వు? నేనూ ఒక పేగునుంచి పుటలేదు కదా ఎందుకు నీకీ విధమైన భావం? అనొచ్చు. ఒకవేళ పద్మ న్యాయాన తన అక్క అయినా ద్రవిడ సాంప్రదాయం ప్రకారం మేనరికం సమ్మతమేగా? ఆర్య సంప్రదాయంలో అక్క కూతురు, కూతురుతో సమానం తను ఆర్యుడు కాడే! (క్షమించాలి ఆంధ్రులు ద్రావిడులా. ఆర్యులా అన్నది సమస్యకాదు; కానొక వ్యక్తి మానసిక ప్రవర్తన)

"సరే" అన్నాడు ఏమీ అనలేక.

పద్మ తృప్తిగా నిట్టూర్పు విడిచింది.

ఆ రాత్రంతా చిట్టిబాబు డాబామీద పిచ్చిగా తిరిగాడు. ఇవతలి గదిలో పద్మజ. మధ్య గది తనది, అవతలిగదిలో పద్మ.

రెండు గంటల ప్రాంతంలో చిట్టిబాబు తన గదిలోకి వెళ్లబోయాడు.

"అబ్బ చంపుతున్నావురా వెధవా!" అన్న పద్మజ మాటలు వినిపించాయి పద్మజ గదివేపు చూశాడు.

పద్మజతమ్ముడు కుసుమాకర్ పద్మజామెనను కావలించుకుని నిద్రపోతున్నాడు. చిట్టిబాబు రక్తనాళాల్లో రక్తం గడకట్టుకుపోయింది. తన చిన్నతనంలో తనూ అంతేగా

తన గదిలోకి వెళ్లబోతూ వుండే పద్మ గుర్తుకొచ్చింది. మెల్లగా పద్మగది దగ్గరకు వెళ్లాడు. పద్మ మంచి నిద్రలో వుంది.

ఆమె దగ్గరకువెళ్ళి ఆమెను ఆపాదమస్తకం చూస్తూ నిలబడిపోయాడు కుసుమాకర్‌కు పద్మజ అక్క. తనకి ఈవిడ అక్క. కుసుమ నిద్రపోయినచే తనూ పద్మ పక్కలో మెడను కావలించుకుని. మీద కాళ్ళు వేసి నిద్రపోవాలను కున్నాడు. కాని ఆమెలేస్తే! చెంప వాయగొడుతుంది. పద్మజ బయటకు తోసేస్తుంది. చౌదరిగారు పులిని కాల్చినట్టు కాలి పారేస్తారు. తనబాధని ఎవరూ అర్థం చేసుకోలేరు. ఎప్పుడూ ఆ ఎనిమిదేళ్ళవాడుగానే వుండిపోతే ఎంత బాగుండేది!

నాలుగున్నర ప్రాంతంలో పద్మ లేచింది. బద్ధకంగా ఒళ్ళు విరుచుకుని కిందికి దిగబోయింది. కాళ్ళు ఎవరిమీదో పడ్డాయి ఉలిక్కిపడి లేచింది.

చిట్టిబాబు తనకాళ్ళ దగ్గర మంచంపట్టీమీద తలపెట్టుకుని కూచుని నిద్రపోతున్నాడు.

ఆమెగుండె వేగంగా కొట్టుకుంది. చుట్టూ భయంగా చూసింది. ఎవరూ లేరు! ఎంతపని చేశాడు! మెల్లగా వంగి తట్టిలేపింది. చిట్టిబాబు బరువుగా కనురెప్పలెత్తి చూశాడు. పద్మను చూసి చప్పున నిలబడ్డాడు

"ఏమిటిది?" అంది.

చిట్టిబాబు మాటల కోసం తడబడ్డాడు. చుట్టూ కంగారుగా చూశాడు.

"ఎవరన్నా చూస్తే ఏమయి వుండేది?

"క్షమించు. నాకు తెలీదు ఎప్పుడొచ్చేనో" అని వెళ్ళిపోయాడు.

పద్మ ద్వారం వరకూ వచ్చి తలుపులు మూసుకుని గడియ పెట్టింది. ఆమె గుండెదడ యింకా తగ్గలేదు. మంచం దగ్గరకు వెళ్లి మళ్ళీ తలుపువేపు చూసింది. లేచివచ్చి మళ్ళీగడియను లాగి చూసింది. అప్పటికి ధైర్యం చాలలేదు. పడక కుర్చీలో కూచుంది.

ఆమెకు నిద్ర పట్టలేదు

(సశేషం)

